మన
# ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి: 2 సంచిక: 89 బుధవారం , జనవరి 22-2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# ప్రజా పాలన గ్రామసభలు పల్లెలలో

**- మండలం లో మొదలైన ప్రజా పాలన గ్రామ సభలు**
**- ఉత్సాహంగా పాల్గొన్న గ్రామ ప్రజలు**
**- పల్లెల్లో ఒక్కసారిగా పండుగ వాతావరణం**

మనప్రజాప్రతినిధి//చేగుంట:మెదక్ జిల్లా చేగుంట మండలం ఉన్న ఇబ్రహీంపూర్, కరీంనగర్, గొల్లపల్లి, కసన్ పల్లి, పోతనషెట్ పల్లి, రాంపూర్, సోమ్లా తండా, ఉల్లి తిమ్మాయిపల్లి , వల్లభాపూర్, గ్రామాలలో నేడు గ్రామసభ నిర్వహించారు ,గ్రామ సభలో అర్హుల జాబితాలో పేర్లు లేని వారు మళ్ళీ దరఖాస్తులు స్వీకరణ చేస్తామని అధికారులు ప్రకటించడంతో నగరాలు పట్టణాల్లో,నివసించే గ్రామ ప్రజలు గ్రామాల బాట పట్టారు. వివిధ ప్రాంతాల్లో నివసించే ప్రజలు గ్రామాలకు రావడంతో గ్రామంలో ఒక్కసారిగా పండుగ వాతావరణం మొదలైంది. దీంతో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జనసముద్రంగా మారాయి ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకులు వారికి అండగా నిలిచి శ్రద్ధతో దరఖాస్తులు పెట్టించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్క పథకాన్ని నేరవేర్చుతూ వస్తుందని ప్రజలు అంటున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నూతన వివాహం జరిగిన వారికి నూతన రేషన్ కార్డులు లేకపోవడంతో దరఖాస్తులు ప్రజలు ఉత్సాహంగా అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా నూతన రేషన్ కార్డులు లేక అనేక ఇబ్బందులు పడ్డామని ప్రభుత్వం నుంచి వచ్చే ప్రభుత్వ పథకాలను కూడా కోల్పోయాం అని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్క పథకాన్ని నెరవేర్చడం సంతోషదాయకం అని లబ్ధిదారులు అన్నారు. అనంతరం అక్కడక్కడ కొన్ని గ్రామాలలో మా పేర్లు ఎందుకు రాలేదని, బ్యానర్ పై మా నాయకుల ఫోటోలు ఎందుకు పెట్టలేదని ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లను పంచాయతీ సెక్రెటరీలను ప్రజలు నిలదీశారు, ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్లు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# రహదారి భద్రతా నియమాలను పాటించాలి

**-ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి -రహదారి భద్రతా నియమాలను పాటించాలి ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ**

మనప్రజాప్రతినిది// చేగుంట:ఈ నెల 23న ఐడిఓసి కార్యాలయంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. అందులో భాగంగానే రహదారి సురక్ష అభియాన్ శ్రద్ధ 2025 గోడ పత్రికను మంగళవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఈ నెల 1వ తేది నుండి 31 వరకు నెల రోజుల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమము ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాటమని ఆయన స్పష్టం చేశారు.అందులో భాగంగానే నేడు ఉదయం 10 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి రాందాస్ చౌరస్తా వరకు 9వ తరగతి నుండి డిగ్రీ కాలేజ్ చదువుతున్న విద్యార్థులతో బైక్ ర్యాలీ ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ భద్రాతా వారోత్సవాలల్లో భాగంగా ప్రజలలో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచడం, రోడ్డు భద్రతా శిక్షణలో భాగంగా వాహన డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రదర్శనలు నిర్వహించడం,సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాలకు రవాణాపై ప్రచార యాత్రలు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో భాగస్వాములవ్వాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్ వెంకటస్వామి, విజయలక్ష్మి, శ్రీలేఖ, విజయలక్ష్మి, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాపాలన వార్డు సభలు

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: –జవహర్ నగర్ లో ప్రజాపాలన వార్డు సభలు –మేయర్ శాంతి డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ కమిషనర్ డాకు నాయక్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినటువంటి ప్రజాపాలన వార్డు సభల కార్యక్రమమును పలు వార్డుల యందు 3వ డివిజన్ కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో వార్డు సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మరియు రేషన్ కార్డుల జాబితాను చదివి వినిపించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,కమీషనర్ డి.డాకు నాయక్ ,మేనేజర్ నగేష్ బాబు, ఆర్ ఓ వెంకటేష్, కార్పొరేటర్లు బల్లి రోజా శ్రీనివాస్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు






# ప్రజలను మభ్య పెట్టడానికి గ్రామసభలు

మన ప్రజాప్రతినిధి//మానకొండూర్:మండల కేంద్రం లో మీడియా సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే పథకాలన్నీ ప్రజలను మభ్యపెట్టడానికి తీసుకొస్తున్నాయని ఆరోపించారు.కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ప్రభుత్వ పథకాలు అనే ఇష్టారాజ్యం ఉందని అన్నారు.ఏ గ్రామంలోనైనా కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పినట్టు వినకుండా అధికారులుగాని, లబ్ధిదారులు గాని లిస్ట్ బయటపెడితే ఆ గ్రామంలో ఎవ్వరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇతర పథకాలు రాకుండా చేస్తానని బహిరంగంగా హెచ్చరిస్తున్నారు అన్నారు. స్థానిక సంస్థలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రమంతా ప్రజలలో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో కులం, మతం, ఏ పార్టీ అనే లాంటి బేధాలు లేకుండా అందరికి సంక్షేమ పథకాలు అమలు చేశామని చెప్పారు. అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందజేయాలి అన్నారు.లేని పక్షంలో ప్రజల తరుపున ప్రభుత్వంపైన పెద్ద ఎత్తున పోరాడుతూనే ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమం లో కార్యకర్తలు పాల్గొన్నారు.



# లారీ డ్రైవర్లు యజమానులకు అవగాహన

**- మద్యం సేవించి వాహనాలు నడపవద్దు,కుటుంబాలకు దూరం కావొద్దు**

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి:వృత్తి నైపుణ్యము గల వారిని డ్రైవర్లుగా నియమించండి.,లారీ డ్రైవర్లు ,యజమానులకు అవగాహన సదస్సులో సత్తుపల్లి ఎం వి ఐ శ్రీనివాసరావు అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా తమ కుటుంబాలకు దూరం కావద్దని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే ఎన్ శ్రీనివాస రావు అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో “జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు” జరుగుతున్నాయి. ఈ సందర్భం పరిష్కరించుకుని మంగళవారం సింగరేణి లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లారీ యజమానులకు, డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎం వి ఐ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ..వృత్తి నైపుణ్యం గల వారిని మాత్రమే డ్రైవర్లుగా నియమించాలని లారీల యజమానులకు సూచించారు. డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగడానికి కారణాలను , పరిష్కార మార్గాలను వివరించారు డ్రైవర్లు వాహనం నడిపేటప్పుడు తమ జాగ్రత్తతో పాటు ఎదుటివారి అజాగ్రత్తను కూడా అంచనా వేయాలనిసూచించారురోడ్డుపై వచ్చే, పోయే వాహనాలను సరిగా గమనించకపోవడం, సెల్ఫోన్లో మాట్లాడుతూ, పరధ్యాసలో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సిగ్నల్స్,డ్రైవింగ్ పట్ల అవగాహన లేకపోవడం, , వాహనాలు కండిషన్ లో లేకపోవడం, మద్యం సేవించి, వేగంగా వాహనాలు నడపడం తదితర కారణాలచే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వివరించారు డ్రైవర్లచే రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ రోడ్డు భద్రత విషయంలో బాధ్యతగల పౌరునిగా ట్రాఫిక్ పోలీసులకు, మోటర్ వెహికల్ అధికారులకు సహకరిస్తానని, ప్రమాదాలకు పాల్పడకుండా వాహనాలు నడుపుతానని,మితిమీరిన వేగంతో, అవగాహన రాహిత్యంతో, అతివేగంగా, జాగ్రత్తగా వాహనం నడపనని లారీ డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ సింగరేణి లారీ ఓనర్స్ అసోసియేషన్ సంఘ బాధ్యులు రమేష్ రెడ్డి, మౌలాలి, చిన్నంశెట్టి శ్రీనివాసరావు,రాంబాబు ,రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.







# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

**-ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వ్యవసాయ కూలీలందరికీ ఇవ్వాలి**
**-ఉపాధి హామీ పథకానికి దీనికి సంబంధం లేకుండా ఇవ్వాలి**
**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ**

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి:వికలాంగులక సైతం రాని ఇల్లుఅందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలిరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీతో ముడిపెట్టి భూమిలేని పేదలకు సైతం మొండి చేయి చూపుతున్నారని భూమిలేని పేద కూలీలందరికీ ఈ పథకాన్ని అమలు చేసి 12,000 ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు.అదేవిధంగా ఇందిరమ్మమ ఇల్లు ఎంపికలో వికలాంగులను సైతం విస్మరించారని రేవంత్ రెడ్డిప్రభుత్వ ఉద్దేశాన్ని అధికారులు కింద స్థాయి నాయకులు అపహస్యం చేస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లువచ్చే విధంగా చర్యలు చేపట్టాలని దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు లేని పేదలను గుర్తించి వారికి కూడా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని సత్తుపల్లి పట్టణంలో ఒకటో వార్డులో గ్రామసభలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దాంతోపాటు సత్తుపల్లి పట్టణంలో వ్యవసాయ కూలీలకు ఈ పథకం లేకుండా చేశారని వ్యవసాయ కూలీలకు సత్తుపల్లి పట్టణంలో కూడా ఇందిరమ్మ భరోసా పథకం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా ఉపాధి హామీ పథకాన్ని మున్సిపాలిటీ పరిధిలో కూడా ఏర్పాటు చేయాలని దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు.తదితరులు పాల్గొన్నారు.



# పేద విద్యార్థికి అండగా ప్రభుత్వం

- బధిర విద్యార్థిని ఉన్నత చదువుకు ప్రభుత్వం అండ
- రూ. లక్ష 40 వేల చెక్కును అందించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్
- కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థిని కుటుంబ సభ్యులులి



మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల: బదిర విద్యార్థిని ఉన్నత విద్యాభ్యాసానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించింది. వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన దోమకొండ లహరి తండ్రి పోచయ్య. ఈమె కరీంనగర్ జిల్లాలోని బధిరుల పాఠశాలలో 10వ తరగతి వరకు చదివారు. ఉన్నత విద్యాభ్యాసం చేసేందుకు ఆర్థిక స్థోమత లేక ఇంటి వద్దే ఉంటున్నారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దృష్టిలోకి వచ్చింది.దీంతో ఆయన ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థి వివరాలు సేకరించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించగా, రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్ష 40 వేల ఆర్థిక సహాయాన్ని సీఎం ఆర్ఎఫ్ సహాయం కింద పంపింది. మంగళవారం దోమకొండ లహరికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చెక్కు అందజేశారు. ఉన్నత విద్య అభ్యసించి అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ కూతురు చదువుకు ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వం, సహకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు దోమకొండ లహరి తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు

# ఎన్నికల ను జయప్రదం చేయండి

నేరేడుచర్ల (మనప్రజా ప్రతినిధి): నేరేడుచర్ల మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికలకు అందరూ హాజరై జయప్రదం చేయాలని మట్టపల్లి విశ్వబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్ర అధ్యక్షులు బొడ్డుపల్లి సుందరయ్య, నేరేడుచర్ల మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు ఎన్నికల పరిశీలకులు సూరోజు సీతారాములు, కొత్తూరి వెంకటేశ్వర్లు తునికిపాటి జగన్నాధాచారి లంకెలపల్లి శంకరాచారి సూరోజు వెంకటేశ్వర్లు ఉరిమళ్ల రామ్మూర్తి వజ్రాల లింగాచారి, జానకి రామాచారి, దేవులపల్లి జనార్ధనాచారి సూరోజు బ్రహ్మాచారి విజ్ఞప్తి చేశారు.



ఫిబ్రవరి 2వ తేదీన విశ్వబ్రాహ్మణ సత్రం లో జరగనున్న ఉమ్మడి నేరేడుచర్ల విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికల్లో నేరేడుచర్ల మరియు పాలక వీడు మండలాల్లో ఉన్న విశ్వబ్రాహ్మణ సోదరీ సోదరీమణులు విధిగా హాజరై నూతన కమిటీ ఎన్నికల్లో పాల్గొనాలని, అలాగే విశ్వబ్రాహ్మణ సత్రం నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని అలాగే విశ్వబ్రాహ్మణులకు సంబంధించిన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు, మరియు అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాల సాధన కొరకు అనుసరించవలసిన విధానాల కొరకు ఈ సమావేశంఏర్పాటు చేయనైనదని అందరూ హాజరై తమ అమూల్యమైన సందేశాలతో పాటు సూచనలు కూడా ఇవ్వాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో కాతోజు వెంకటా చారి తంగేళ్లపల్లి మట్టా చారిపుల్లయ్య పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు జోరు

- నిరుపేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం
- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి పథకం అందుతుంది..
- మరో పది సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించాలి
- 2వ వార్డులో వార్డు సభను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మంజుల కమిషనర్ ఆశ్రిత్ కుమార్ మరియు యువజన కాంగ్రెస్ సెక్రెటరీ ఎర్రబోలు రాజిరెడ్డి



మనప్రజాప్రతినిధి//సిద్ధిపేట:సిద్ధిపేటలో మున్సిపాలిటీ రెండో వార్డులో మంగళవారం మున్సిపల్ చైర్మన్ మంజుల యువజన కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ ఎర్రబోలు రాజిరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు సాయి మల్లు ఉపాధ్యక్షుడు బండారి కనకరాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామని అన్నారు. రేషన్ కార్డులు రానివారు ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు వారి పేర్లు రాకుంటే అధికారులకు మరొక దరఖాస్తు ఫారాని నింపి ఇవ్వాలని అన్నారు. ఎవరు కూడా బాధపడవద్దని కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల అండగా నిలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన వారికి మోసం జరగదని అర్హులైన వారికి అన్ని పథకాలు అందించేలా కృషి చేస్తాం అని అన్నారు. పథకాలకు సంబంధించి ఎవరి పేర్లు అయినా రాకుంటే మా ఇందిరమ్మ కమిటీ సభ్యుల దృష్టికి గాని అధికారుల దృష్టికి గాని తీసుకురావాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు మంచి పథకాలు అందజేస్తున్నదని ప్రజల నుండి మంచి స్పందన వస్తున్నదని అన్నారు. మీ చల్లని దీవెనలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ప్రజలు దీవించాలని అన్నారు. మరో మూడు రోజుల పాటు దరఖాస్తు చేయనివారు మీ వార్డులో నిర్వహించే వార్డు సభల్లో దరఖాస్తు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరీ రాజిరెడ్డి ఓబిసి సెల్ జిల్లా సెక్రెటరీ జంగాని శ్రీనివాస్ వార్డు అధ్యక్షుడు నాయిని సాయి మల్లు ఉపాధ్యక్షుడు కనకరాజు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# యువత పాత్ర కీలకం

- రోడ్డు ప్రమాదాలను నివారించడం లో యువత పాత్ర కీలకం
- ఇల్లంతకుంట ఎస్సై కే ,శ్రీకాంత్ గౌడ్

మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల :రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ గారి సూచనల మేరకు ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల ఎస్సై కదిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రోడ్ భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఎస్సై మాట్లాడుతూ.ప్రతి ఒక్క విద్యార్థి తమ ఇంటి సభ్యులకు హెల్మెట్ ధరించి వాహనం నడుపవలెను అని .మరియు అతి వేగంగా మరియు మద్యం సేవించి వాహనం నడపకూడదని చెప్పవలెను మరియు అదే విధంగా మైనర్లు వాహనాలు నడుపారదాని తెలియజేయండం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపిల్ దేవరాజం మరియు సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది



# నిరంతరం పోరాటం చేస్తాం

- ఏఐటీయూసీలో చేరిన అంగన్వాడీ టీచర్లు
- వారి సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తాం
- ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి

మనప్రజాప్రతినిధి//నారాయణఖేడ్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్జి అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో ఏఐటీయూసీ లో అంగన్వాడీ టీచర్లు చేరడం జరిగింది అంగన్వాడీ టీచర్ల సమస్యల ఏఐటియుని పోరాటం సిద్ధంగా ఉందన్నారు ఏఐటీయూసీలో చేరడాన్ని ఏఐటీయూసీ నాయకత్వం సాగ తీస్తుందన్నారు చేరికలో అంగన్వాడి టీచర్లు నిర్మల విద్యావతి రేఖ సంగీత పుణ్యవతి బసమ్మ సమాధానం గంగుబాయి దత్తమ్మ లలితా బాయ్ మూడు సెక్టార్లకు సంబంధించిన అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



# నూతన డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

నేరేడుచర్ల//మనప్రజా ప్రతినిధి:పి ఆర్ టి యు నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్షులు య డ వెల్లి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జడ్.పి.హెచ్.ఎస్ నేరేడుచర్ల పాఠశాల యందు మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా నూతన డైరీ ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా పిఆర్టియు మండల అధ్యక్షులు వై సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పి ఆర్ టి యు నేరేడుచర్ల మండల శాఖలో పనిచేయుచున్న రాష్ట్ర జిల్లా మండల బాధ్యులకు నూతన డైరీలను అందించడం వల్ల ఉపాధ్యాయుల వివిధ సమస్యల పట్ల జీవోలను చదివి పరిష్కరించుటకు డైరీ ఉపయోగపడుతుందని తెలియజేశారు పిఆర్టియు సంఘం ఉపాధ్యాయ సమస్యల సాధించడంలో ముందుంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోస్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు పెంచికల్ దిన్న కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎల్ శ్రీనివాసరావు జడ్పిహెచ్ఎస్ దాచారం జిహెచ్ఎం బాలు జడ్పీహెచ్ఎస్ సోమవారం జిహెచ్ఎం ఆర్ శ్రీనివాస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు మామిల్ల శ్రీనివాస్ రెడ్డి కందిమల్ల సైదులు కట్టా శ్రీనివాస్ రెడ్డి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చందమల్ల వెంకన్న ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు మాజీ మండల అధ్యక్షులు చల్ల ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావద్దీప్లా నాయక్ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు కీసర ప్రసాద్ జిల్లా కార్యదర్శిలు పోలిశెట్టి శ్రీధర్ రౌతు సత్యనారాయణ మండల అసోసియేట్ అధ్యక్షులు మూలగుండ్ల వెంకటరెడ్డి నాగయ్య పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు



# రాగి జావ పంపిణీ



సత్తుపల్లి//మన ప్రజాప్రతినిధి.:తెలంగాణా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డ్ ఆదేశాలు మేరకు ప్రతిరోజు ఉదయం 11:00 గంటలకు రాగి జావ విద్యార్థులందరికి అందించడం జరుగుతుంది, మార్చి 5 వ తేది నుండి జరిగే పబ్లిక్ పరిక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి పరిక్షలు మంచిగా రాయాలని ఈ రాగి జావ కార్యక్రమం తెలంగాణా ప్రభుత్వం చేపట్టింది . ఈకార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ బి. భాగ్యలక్ష్మి మేడం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లలితమ్మ, ప్రమీల, వనజరాణి, కల్పన, సత్యనారాయణ, కృష్ణవేణి, వెంకటేశ్వరరావు, జాబినా, సంధ్యారాణి, ప్రియాంక, వెంకటేశ్వర్లు, సీత, సౌజన్య పాల్గోన్నారు.

# క్రీడాకారులకు పరంజ్యోతిచేయూత



మనప్రజాప్రతినిధి//చేగుంట,:మెదక్ జిల్లా .చేగుంట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ యూత్ అసోసియేషన్ క్రీడాకారులకు ప్రముఖ సంఘ సేవకులు, వాసవియన్, మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి వాలీబాల్,నెట్టు అందజేశారు. ఎస్సీ కాలనీలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యుల కోరిక మేరకు వాలీబాల్, నెట్, ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జోకుంటి రాజా గౌడ్ , ఎన్ పంచాక్షరి,వాలీబాల్ క్రీడాకారులు పొట్టి దుర్గాప్రసాద్, నవీన్,బాలేష్,అక్బర్,గణేష్,ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

# కమిటీ హాల్

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కీసర నాగారం: మేడ్చల్ జిల్లా కీసర మండల్ నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 17 వార్డ్ లోని న్యూ హనుమాన్ నగర్ కాలనీ లో మున్సిపల్ సాధారణ నిధులు సుమారు రూ. 18.50 లక్షలతో నిర్మించిన కమ్యూనిటి హాల్ ని ప్రారంభించిన నాగారం మున్సిపల్ చైర్ పర్సన్ కౌకుట్ల చంద్రా రెడ్డి. ఈ కార్యక్రమములో కమిషనర్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్,మరియు కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.



# గ్రామసభలు ప్రారంభం

మనప్రజాప్రతినిధి//ఆందోల్,:అల్లాదుర్గం గ్రామ పంచాయతీలో జరిగిన ప్రజా పాలన గ్రామసభ లో రైతు భరోసా. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు రేషన్ కార్డు గురించి హాజరైన లబ్ధిదారులతో



మాట్లాడి ఎవరైతే ఉన్నారో వారికి ఇవ్వాలని చెప్పడం జరిగింది . ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి కరుణాకర్ ఎంపీడీవో ఎన్ చంద్రశేఖర్, ఆర్ ఐ రెవెన్యూ గారు పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ మరియు ఇతరులు పాల్గొనడం జరిగింది.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ ఘట్కేసర్:ఘట్కేసర్ మున్సిపాలిటీ లోని 3వ వార్డు, మరియు 6వ వార్డులో ఏర్పాటు చేసిన వార్డు సభ లో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ కమిషనర్ చంద్రశేఖర్.ఈ సందర్భంగా ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ గ్రామ, వార్డు సభల్లో కొలిక్కిరానుంది. తొలి విడతలో స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఐతే స్థలం లేని అర్హుల జాబితా ఖరారు చేసే ప్రక్రియ కొన్నాళ్లుగా సాగుతోంది. ప్రజా పాలనలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కేంద్ర పథకానికి అనుగుణంగా రూపొందించిన మొబైల్ యాప్‌లో దరఖాస్తుదారుల వివరాలు సేకరిస్తున్నారు.గ్రామాల్లో సర్వే ముగిసినా జీహెచ్ఎంసీ వరంగల్, ఖమ్మం వంటి ప్రాంతాల్లో పూర్తి కాలేదు. ఇప్పటి వరకు జరిగిన సర్వే ప్రకారం సుమారు 31 లక్షల మందిని అర్హులుగా గుర్తించారు. వారిలో 18 లక్షల మందికి సొంత ఇంటి స్థలం ఉంటే, సుమారు 12 లక్షల మందికి స్థలం లేదు. స్థలం లేని సుమారు లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని సర్కార్ భావిస్తోంది. సుమారు 40 లక్షల దరఖాస్తులు ఇంకా పరిశీలన దశలోనే ఉన్నట్లు సమాచారం.ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు ఇందిరమ్మ ఇండ్ల కోసం గతంలో దరఖాస్తు చేసుకోని వారు నేటి నుంచి గ్రామ, వార్డు సభల్లో ఇవ్వవచ్చని ప్రభుత్వం తెలిపింది. సర్వే పూర్తికానివి కొత్తగా వచ్చే దరఖాస్తులను పరిశీలించిన తర్వాతే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తుది జాబితా ఖరారు చేసే అవకాశం ఉంది. ఐతే ఈ నెల 26న లాంఛనంగా ఇళ్ల నిర్మాణం ప్రారంభించేందుకు ఎలాంటి అభ్యంతరాలు లేని అర్హులను కొంత మందిని ఎంపిక చేస్తారని తెల్ల రేషన్ కార్డు లేని వారు కూడా విడతల వారిగా అప్లికేషన్ చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి , నస్రీన్ సుల్తానా, కడుపోలా మల్లేష్ , కో- ఆప్షన్ సభ్యులు బొక్క సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్ , డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు, బిజెపిఅధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్ , నాయకులు సిరాజ్, బొక్క విష్ణు వర్ధన్ రెడ్డి, బొక్క సత్తి రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మనప్రజాప్రతినిధి//ఉప్పల్ చిలకనగర్:ఉప్పల్ నియోజకవర్గ చిల్కానగర్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరియు చిలకానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి చిల్కానగర్ డివిజన్లోని సుమారు 49 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవం చేశారు.39 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బ్యాంక్ కాలనీ మొదటి అంతస్తు సంక్షేమ సంగం భవన నిర్మాణ శంకుస్థాపన.నార్త్ కళ్యాణపురి పార్కులో 10 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని దశలవారీగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని బ్యాంక్ కాలనీలోని సంక్షేమ సంగం మొదటి అంతస్తు భవనాన్ని నిర్మిస్తామని గతంలో ఇచ్చిన మాట ప్రకారం గా ఈరోజు మొదటి అంతస్తు ప్రారంభోత్సవం చేసుకున్నామని తెలిపారు, అదేవిధంగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ దంపతులు ప్రతినిత్యం ప్రజలలో ఉంటూ ప్రజాసంక్షేమం కోసం అనునిత్యం పాటుపడుతూ ముందుకు సాగుతున్నారని వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి కాలనీలో బస్తీలో సంక్షేమ సంఘాల బలోపేతం ఎంతో అవసరమని ఈ సంక్షేమ సంఘాల ద్వారానే కాలనీలు అభివృద్ధికి దోహదపడతాయని ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో ఉంటుందని కొనియాడారు. అదేవిధంగా తమ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని మా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఇలా పనుల ద్వారా రుణం తీర్చుకుంటున్నామని తెలిపారు, చిల్కానగర్ డివిజన్లో సుమారు 80 కోట్ల నిధులతో ఇప్పటివరకు అభివృద్ధి జరిగిందని చాలా సంతోషంగా ఉందని తెలుపుతూ ముఖ్యంగా ఈ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులకు సహకరిస్తున్న మా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, మహిళా నాయకురాలు, మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# నూతన రేషన్ కార్డులు

**-ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హుల ఎంపిక**
**-ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-పథకాల అమలు నిరంతర ప్రక్రియ నూతన కార్యక్రమాల లబ్ధిదారుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి**

మనప్రజాప్రతినిధి//ఖమ్మం:ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామం, ఖమ్మం నగరం 6 వ



డివిజన్ లో నిర్వహించిన గ్రామ వార్డు సభలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్
ఖమ్మం ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామం, ఖమ్మం నగరం 6 వ డివిజన్ లో నాలుగు నూతన పథకాల అమలుపై నిర్వహించిన గ్రామవార్డు సభలలో పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న నాలుగు పథకాల అర్హుల ప్రాథమిక జాబితాను పరిశీలించి చేర్పులు, మార్పులు ఏవైనా ఉంటే చర్చ పెట్టుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల మార్గదర్శకాలను గ్రామ వాట్సప్ గ్రూపులు, న్యూస్, అధికారుల ద్వారా తెలియజేశామని అన్నారు. 4 నూతన కార్యక్రమాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన చేసి లబ్ధిదారుల యొక్క ప్రాథమిక జాబితా గ్రామసభలలో పెడుతున్నామని, ఎక్కడ ఎటువంటి దాపరికాలు లేకుండా, పూర్తి పారదర్శకంగా ప్రజలకు తెలిసేలా పథకాల అమలు ఉంటుందని, జాబితాలో అనర్హులు ఎవరైనా ఉంటే వివరాలు అందించాలని మళ్లీ విచారణ చేయిస్తామని అన్నారు. ప్రాథమిక జాబితాలో అర్హులు ఎవరైనా లేని పక్షంలో గ్రామ సభలలో లేదా ఎంపీడీవో కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయాలలో ఉన్న ప్రజా పాలన కేంద్రాలలో మళ్లీ దరఖాస్తులను తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి పథకాల లబ్ది చేకూరుస్తామని అన్నారు. గ్రామ సభ/వార్డు సభల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసినట్లు, జాబితా లో పేర్లు సరిచూసుకోనుటకు, జాబితాలో పేర్లు లేని వారికి దరఖాస్తు పెట్టుకొనుటకు అధికారులు సహకరిస్తారని కలెక్టర్ తెలిపారు.ప్రస్తుతం గ్రామ సభలలో పెట్టిన జాబితా, ప్రాథమిక జాబితా మాత్రమేనని తుది జాబితా కాదని, ప్రజలు ఎవరు ఆందోళన చెందకుండా ఉండాలని, పథకాల



అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ పథకాలు అందుతాయని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం రూరల్ మండల ప్రత్యేక అధికారిణిజిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ కుమార్, ఏపీఎం శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడ ప్రాంగణం కి గ్రీన్ సిగ్నల్

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్:మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత ప్రభుత్వంలో క్రీడ మైదానానికి కేటాయించిన స్థలంలో సర్వేనెంబర్ లో గల 704 మరియు706 లో కొద్ది రోజులుగా రాత్రికి రాత్రే ఇట్టి స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు అందడంతో కాపుర తాసిల్దార్ సుచరిత స్వయంగా దగ్గర ఉండి పరిశీలించి సర్వే చేశారు. కొన్ని సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న జవహర్ నగర్ యువత క్రీడ మైదానానికి గ్రీన్ సిగ్నల్ రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న 13 ఆర్డర్లను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అమలు పరుస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.





# నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడిఉంది

**-నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడిఉంది**
**-ఇందిరా మహిళాశక్తి చీరల కోసం 4.24 కోట్ల మీటర్ల ఆర్డర**
**-రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల :సిరిసిల్ల చేనేత కార్మికులకు ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం స్వయం సహాయక సంఘాలకు అందించే యూనిఫాం చీరల ఆర్డర్ ఇచ్చి పెద్ద ఎత్తున పని కల్పించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు అందించే ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా అందరికీ ఒకే రంగు గల ఒక్కొకరికి ఒక్కో చీరను అందజేసేందుకు 4.24 కోట్ల మీటర్ల చీరల ఆర్డర్స్ అందజేసినట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 30 వ తేది లోపు ఈ చీరలు సిద్ధం కానున్నాయని ఆకాంక్షించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సిరిసిల్ల కి 50 కోట్లతో యార్న్ బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారుస్కూల్ యూనిఫాం మరమగ్గాల సంఘాలకు 65.67 లక్షల మీటర్స్ ఆర్డర్ ఇచ్చామని గుర్తు చేశారు. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న వివిధ శాఖలకు సంబంధించి 500 కోట్ల బకాయిలు విడుదల చేశామని తమ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందనివెల్లడించారు. గత ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యలను విస్మరించిందని బకాయిలుకూడాచెల్లించకుండా చేనేత కార్మికులను ఇబ్బందులకు గురి చేసిందని తెలిపారు.

# ప్రజాపాలన సభ లో ఎమ్మెల్యే

మనప్రజాప్రతినిధి//నారాయణఖేడ్:నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని చాంద్ ఖాన్ పల్లి మరియు మంగళ పేట్ లో నిర్వహించిన ప్రజాపాలన లో భాగంగా మున్సిపాలిటీ వార్డుసభ కార్యక్రమంలో పాల్గొన్న ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు వంటి పథకాలను ప్రజలకు అందివ్వడం జరుగుతుందని అన్నారు ఈ పథకాలను త్వరలోనే అమలు చేయబోతున్నామని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో గ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, వివేకానంద, రాజేష్ చౌహాన్, రామకృష్ణ, మాజిద్, నర్సింలు, నద్దాం, హనుమద్లు,అభిషేక్ శేట్కర్ కౌన్సిలర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తహేర్ అలి, పండరి రెడ్డి ముంతాజ్ సెట్ మాజీ ఎంపిటిసిలు, జ్ఞానేశ్వర్, తదితర ముఖ్య నాయకులు మరియు వార్డు ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు






# సంక్షేమ పథకాలు పొందాలి

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కీసర నాగారం:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా జనవరి 26 నుండి ప్రారంభించే సంక్షేమ పథకాల లో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కై 1,2,3,4,5 మరియు 6 వ వార్డులో వార్డు సభలు ఏర్పాటు చేసారు.5 వ వార్డులో జరిగిన వార్డుసభలో ముఖ్య అతిథిగా చైర్మన్ చంద్ర రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని కోరారు.వార్డుల వారీగా అర్హుల జాబితా పై అభ్యంతరాలు గురించి వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జాబితాలో పేరు రాని వారు వార్డు సభ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ వార్డు సభకు 5 వ వార్డు కౌన్సిలర్ అన్నంరాజు లావణ్య శ్రీనివాస్ , అధ్యక్షత వహించారు.కమిషనర్ భాస్కర్ రెడ్డి,మేనేజర్ చంద్ర శేఖర్,వార్డుఅధికారులు,పాల్గొన్నారు



